క్లుప్తంగా

అధ్యాపకుడికి బంగారు పతకం



నాగరాజును సన్మానిస్తున్న విద్యాసంస్థల బాధ్యులు

తల్లాడ: తల్లాడ కేఎస్ఎం జూనియర్ కళాశాల ఇంగ్లిషు అధ్యాపకుడు వాడపల్లి నాగరాజుకు కాకతీయ యూనివర్సిటీ నుంచి గోల్డ్ మెడల్ లభించింది. ఆయన 2018లో ఎంఏ ఇంగ్లిష్ పూర్తిచేయగా యూనివర్సిటీ టాపర్‌గా నిలిచాడు. ఈ మేరకు వరంగల్‌లో జరిగిన కేయూ స్నాతకోత్సవం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా బంగారు పతకం అందుకున్నాడు. ఈ సందర్భంగా నాగరాజును మంగళవారం కేఎస్ఎం విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, డైరెక్టర్ కోటగిరి శ్రావణి, ప్రిన్సిపాల్ తాళ్లూరి రామారావు, అధ్యాపకులు సన్మానించారు.

మధిరలో యూరియా కొరత లేదు

మధిర: మండలానికి జులైలో 222.28 టన్నులు యూరియా అవసరం ఉండగా మంగళవారం వరకు 205 టన్నులు అందుబాటులో ఉందని మండల వ్యవసాయాధికారి కె.సాయిదీక్షిత్ తెలిపారు.ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ.. రైతులు ఎవరూ ఆందోళన చెందొద్దని, రెండేళ్లలో మండలంలో ఉపయోగించిన యూరియాని దృష్టిలో ఉంచుకొని కొరత లేకుండా జిల్లా నుంచి కేటాయిస్తున్నట్లు తెలిపారు. అలానే ఒక బస్తా యూరియాలో ఎంతయితే నత్రజని పోషకం ఉంటుందో అంతే నత్రజని పోషకం 1/2 లీటరు నానో యూరియా ద్వారా లభిస్తుందన్నారు.

సీపీఐ మండల కార్యదర్శిగా సత్యనారాయణ

కారేపల్లి: సీపీఐ సింగరేణి మండల కార్యదర్శిగా మాధారం గ్రామానికి చెందిన పాపినేని సత్యనారాయణ ఎన్నికయ్యారు. మంగళవారం మాధారం గ్రామంలో జరిగిన పార్టీ మండల మహాసభలో సింగరేణి మండల సీపీఐ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఆయనతోపాటు సహాయ కార్యదర్శులుగా చెన్నంశెట్టి భూషయ్య, దళ్‌సింగ్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర నాయకులు భాగం హేమంతరావు, వైరా నియోజకవర్గ ఇంచార్జి యర్ర బాబు, నాయకులు ఉంగరాల సుధాకర్, తాతా వెంకటేశ్వర్లు, బట్టు సంగయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్‌ఫీల్డ్ హైవే పరిశీలన



రైతులతో మాట్లాడుతున్న ఆర్డీఓ

వైరా: వైరా సమీపంలోని గండగలపాడు వద్ద గ్రీన్‌ఫీల్డ్ హైవేను ఖమ్మం ఆర్డీఓ జి.నరసింహారావు మంగళవారం పరిశీలించారు. హైవే నిర్మాణంలో భాగంగా రైతులు పొలాలకు వెళ్లకుండా అడ్డుగోడ కడుతున్నారని పలువురు సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో కలెక్టర్ సూచన మేరకు ఆర్డీఓ, వైరా తహసీల్దార్ కే.వీ.శ్రీనివాస్ మంగళవారం ఇక్కడి పంట కాల్వలు, రహదారిని పరిశీలించారు. పూర్తి వివరాలతో కలెక్టర్‌కు నివేదిక ఇచ్చి రైతుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. రైతులు, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో.. చిరస్థాయిగా వైఎస్సార్..

ప్రజల గుండెల్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిరస్థాయిగా నిలిచిపోతారని పలువురు నాయకులు అన్నారు. వైఎస్సార్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు నాయకులు, అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



సత్తుపల్లి: వైఎస్సార్ విగ్రహానికి గజమాలతో నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



వైరాలో..



మధిరలో..



సత్తుపల్లి: జయంతి వేడుకల్లో భాగంగా మున్సిపల్ కార్మికులతో సహపంక్తి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే రాగమయి, దయానంద్



ఏన్కూరులో ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, తదితరులు



సత్తుపల్లిరూరల్: గంగారంలో..



ఎర్రుపాలెంలో..



బోనకల్‌లో..



వైరా రూరల్: గొల్లపూడిలో..



కల్లూరులో..



చింతకానిలో..



తల్లాడలో..



కారేపల్లిలో..



కొణిజర్లలో..

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



సత్తుపల్లిరూరల్: ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

వైరా: నేడు జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక, కర్షక, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, రాష్ట్ర నాయకుడు చింతనిప్పు చలపతిరావు పిలుపునిచ్చారు. మంగళవారం సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. పాసంగుల పాటి చలపతిరావు, వడ్లమూడి మధు, బొంతు సమత, పారుపల్లి కృష్ణారావు, శ్రీనివాసరావు, ప్రసాద్, బోగేశ్వరరావు, మల్లిఖార్జున్ ఉన్నారు.

సత్తుపల్లిరూరల్: సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సత్తుపల్లి పట్టణంలో వివిధ ఆటో కార్మికుల అడ్డాల వద్ద ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మటూరి రామకృష్ణ, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు సర్వేశ్వరరావు, టీయూసీఐ జిల్లాకమిటీ సభ్యులు అమర్లపూడి శరత్ సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. అడ్డా ప్రెసిడెంట్లు భద్రి, రాంబాబు, కేశవరావు, ప్రసాద్‌సింగ్, రాము, రమేష్, నాగరాజు, కాశిరావు, పుల్లయ్య, రాంబాబు, వెంకటేశ్వరరావు, సూరిబాబు, యాకూబ్ పాల్గొన్నారు.

బోనకల్: సమ్మెను జయప్రదం చేయాలని బీకేఎంయూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడిపల్లి ఏసు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సమ్మె జయప్రదం చేయాలని ప్రచారం నిర్వహించారు. శ్రీనివాసరావు, యంగల ఆనందరావు, కొంగర భాస్కర్‌రావు, ఖాదర్‌బాబు, వీరబాబు ఉన్నారు.

ఎర్రుపాలెం: సమ్మెను విజయవంతం చేయాలని, పెద్ద ఎత్తున కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొనాలని సీపీఎం మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ కోరారు. మండలంలోని మీనవోలులో ఆటోకార్మికులతో కలిసి ప్రచారం చేశారు.



బోనకల్‌లో..



ఎర్రుపాలెంలో..

ఆలయ అభివృద్ధికి రూ.48 లక్షలు

చింతకాని: మండల కేంద్రంలోని చెన్నకేశవ స్వామి దేవాలయం అభివృద్ధికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రూ.48 లక్షలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ యండపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ... దేవాలయానికి నిధులు విడుదల చేసిన భట్టికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆయిల్‌పాం సాగు లాభదాయకం



ఆయిల్‌పాం మొక్కల వద్ద అధికారులు, రైతులు

ముదిగొండ: ఆయిల్‌పాం సాగు లాభదాయకమని వ్యవసాయాదికారిణి సరిత అన్నారు. మండలపరిధిలోని సువర్ణాపురంలో రైతులు అశోక్, సతీష్ భూమిలో చేపట్టిన ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని ఏఓ సరిత, మధిర ఉద్యాన అధికారి విష్ణు, ఏఈఓ లిఖిత లు మంగళవారం పరిశీలించారు. ఆయిల్‌ఫెడ్ ఫీల్డ్ అసిస్టెంట్ అనిల్, సతీష్ ఉన్నారు.

స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యం..

● ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

వైరా: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఇటీవల రాష్ట్ర పర్యటన సందర్భంగా చేసి దిశా నిర్దేశం మేరకు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు సంబంధించిన మండల కేంద్రాలలో సమీక్షా సమావేశాలు నిర్వహించడానికి బయలుదేరుతున్న డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ వాహనాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. టీపీసీసీ కార్యదర్శి నూతి సత్యనారాయణ, వివిధ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, వడ్డె నారాయణరావు, స్వర్ణ నరేందర్, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు దొబ్బల సౌజన్య, మొక్కా శేఖర్‌గౌడ్, వీరభద్రం, బొందయ్య,సాయి ఉన్నారు.



వైరా: వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

విత్తనాల పంపిణీ..

ఏన్కూరు: రైతులకు అండగా ప్రభుత్వం ఉంటుందని ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ అన్నారు. స్థానిక రైతువేదికలో జాతీయ ఆహార భద్రత మిషన్ కింద వచ్చిన కందులు, మినుములు విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరావు, ఏఓ నర్సింహారావు, ఏఈఓలు ఉన్నారు.

పథకాలను ఇంటింటికీ వివరించాలి

● ఎమ్మెల్యే రాగమయి



పెనుబల్లి: మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాగమయి

పెనుబల్లి/ కల్లూరు: సత్తుపల్లి నియోజకవర్గంలో ఇప్పటి వరకు రూ.800 కోట్ల అభివృద్ధి జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి వివరించాలని ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. పెనుబల్లి మండలకేంద్రంలోని ఆర్యవైశ్య కల్యాణమండపంలో, కల్లూరు మండలకేంద్రంలో మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. పెనుబల్లిలో దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి ఆయనకు నివాళులర్పించారు. ఈ సమావేశాల్లో డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, కల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ, వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు, గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావు, పీసీసీ జనరల్ సెక్రటరీ నూతి సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా మహిళ అధ్యక్షురాలు సౌజన్య, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, నాయకులు సయ్యద్ గౌస్, కీసర శ్రీనివాసరెడ్డి, సీతారామారావు, అలుగోజు చిన్నస్వామి, కరీముల్లా, ఏనుగు సత్యంబాబు, భాగం ప్రభాకర్, లక్కినేని కృష్ణ, పెద్దబోయిన శ్రీను, దామల రాజు, నోటి కృష్ణారెడ్డి, షేక్ బాజి, తోట సుబ్బారావు, పొన్నూరు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

నానో యూరియా వాడకంతో పోషకాలు

తల్లాడ: నానో యూరియా వాడకంతో మొక్కకు పోషకాలు ఎక్కువ మోతాదులో అందుతాయని, ఖర్చు తక్కువగా ఉంటుందని సత్తుపల్లి వ్యవసాయ సంచాలకులు వి.శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో పత్తి పొలంలో మంగళవారం నానో యూరియాపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యూరియాతో పోల్చుకుంటే నానో యూరియా పోషక వినియోగ సామర్థ్యం ఎక్కువగా ఉంటుందని, పర్యావరణ కాలుష్యం తక్కువగా ఉంటుందన్నారు. అన్ని రకాల సూక్ష్మ పోషకాలు మొక్కకు అందుబాటులోకి వస్తాయన్నారు. పంట విత్తిన నెల రోజుల తర్వాత నుండి పంట కాలంలో 20, 40 రోజుల తర్వాత నానో యూరియా స్ప్రే చేసుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఓ ఎండి.తాజుద్దీన్, ఏఈఓ హసీనా, ఇఫ్కో డీలర్, రైతులు పాల్గొన్నారు.

‘ఒక పలక, ఒక బలపం’కు స్పందన



నోట్ పుస్తకాలు, పలకలు అందజేస్తున్న అధ్యాపక బృందం

కల్లూరు: స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి, ఉపాధ్యాయుడు వరకా రామారావు చేపట్టిన ‘ఒక పలక, ఒక బలపం, ఒక పుస్తకం’ కార్యక్రమానికి విశేష స్పందన వస్తోంది. ఈ మేరకు మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కుతుంబాక శ్రీనివాసరావు, అధ్యాపకులు కార్యక్రమానికి గాను 100 నోట్ పుస్తకాలు, 60 పలకలు, 10 బాక్సులు బలపాలు, 100 పెన్సిళ్లు అందజేశారు. సేకరించిన సామగ్రిని పేద విద్యార్థులకు అందచేయనున్నట్లు రామారావు తెలిపారు. ఈ సందర్భంగా దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కువ్వారపు శ్రీనివాసరావు, ఎస్‌కే.షకీలా భాను, కోట కిరణ్‌కుమార్, రమాదేవి, మేక రాజేష్, ఫౌండేషన్ వలంటీర్లు ఉబ్బన బాబూరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

ఏన్కూరు: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ మేనేజర్ రాజేష్ కోరారు. స్థానిక ఐకేపీ కార్యాలయంలో ఇందిరా మహిళాశక్తి సంబురాలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఆర్థిక అక్షరాస్యత, శ్రీనిధి, బ్యాంకు లింకేజీ ఇతర రుణాలపై సాధించిన ప్రగతిపై వివరించారు. అనంతరం ఉత్తమ గ్రామ సమాఖ్యలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ వెంకట రామారావు, ఏపీఎం వెంకట్, సీసీలు, సమాఖ్యలు స్వర్ణ కృష్ణవేణి, భారతి, రాధమ్మ, ఉమా ఉన్నారు.

ఇందిరా మహిళా శక్తితో ప్రగతి

మధిర: ఇందిరా మహిళా శక్తి నిర్వహిస్తున్న కార్యక్రమాలతో మహిళల్లో ప్రగతి కనిపిస్తోందని మండల సమాఖ్య అధ్యక్షురాలు విజయలక్ష్మి అన్నారు. మంగళవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి సంబురాల్లో భాగంగా మండల సమాఖ్య సమావేశం నిర్వహించారు. మండలంలో మహిళా సంఘాల ద్వారా చిలుకూరు, నక్కలగరుబు గ్రామాల్లో ఇసుక రాంపులు ఏర్పాటు చేశామని, వీటి ద్వారా రూ.26 లక్షలు గ్రామ సమాఖ్యలకు ఆదాయం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఏపీఎం సుబ్బారావు, సిబ్బంది ఉన్నారు.

ముదిగొండ: ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని మహిళలు ఎదగాలని ఏపీఎం కల్పన అన్నారు. ముదిగొండలోని స్త్రీ శక్తి భవనంలో మహిళా శక్తి సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీసీలు రాజేశ్వరీ, అనురాధ, వెంకటరామారావు, నాగేశ్వరరావు, సైదులు, హరికృష్ణ, మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు ఉమారాణి, కార్యదర్శి కల్యాణి, కోశాధికారి మౌనిక తదితరులు ఉన్నారు.

అనుమతులు లేకుండా మట్టి తరలిస్తే చర్యలు

ముదిగొండ: అనుమతులు లేకుండా మట్టి తరలిస్తే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ సునిత ఎల్జిబెత్ అన్నారు. ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పక్కన ఉన్న గుట్ట నుంచి మట్టి అక్రమంగా తరలిస్తున్నారని గ్రామస్తులు మంగళవారం తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఆమె ఆదేశాల మేరకు మట్టి తరలిస్తున్న ప్రదేశాన్ని ఆర్ఐ వహిదా పరిశీలించి మట్టి తోలకం పనులు నిలిపివేశారు. అనుమతులుంటేనే మట్టి తరలించాలన్నారు.

బీఎల్‌ఓల పాత్ర కీలకం



శిక్షణకు హాజరైన బీఎల్‌ఓలు

మధిర: ఓటరు జాబితా తయారీలో బీఎల్‌ఓల పాత్ర కీలకంగా ఉంటుందని తహసీల్దార్ ఆర్.రాంబాబు అన్నారు. మంగళవారం టీవీఎం పాఠశాలలో మండలంలోని బీఎల్‌ఓలకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీఎల్‌ఓలు అందరూ తమ పరిధిలోని 18 ఏళ్లు నిండిన వారిని ఓటరుగా నమోదు చేయాలన్నారు. నియోజకవర్గం ఏఎల్ఎంటీలు ఎండి.జమీర్, జె.విశ్వనాథం అవగాహన కల్పించారు.

ఎమ్మెల్యేకు వినతి

కొణిజర్ల: మండలంలోని తీగలబంజర గ్రామ పంచాయతీ శివారు గ్రామాలైన మంగాపురం, రత్నాపురం గ్రామాలలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కొలిపాక వెంకటేశ్వర్లు, షేక్ దాదా సాహెబ్‌లు వినతిపత్రం అందజేశారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

సంక్షిప్తంగా..

ఆలయాల్లో అన్నదానం

సత్తుపల్లిరూరల్: పట్టణంలోని వేంసూరురోడ్ మెట్టాంజనేయస్వామి, అయ్యగారిపేట భక్తాంజనేయస్వామి ఆలయాల్లో మంగళవారం స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్టాంజనేయస్వామి ఆలయంలో పట్టణానికి చెందిన కొల్లి కరుణాకర్‌రావు, అనురాధ దంపతులు రూ.14,500 వితరణగా అందించి అన్నదానం నిర్వహించారు. కాలినేని కాంతారావు, మల్లూరు అంకమరాజు, వెంకటరమణ, చెన్నయ్య, ప్రసాద్, మాధవరావు, రజిని, పవన్ ఉన్నారు.

మొక్కలు నాటిన నాయకులు

తల్లాడ: జనసంఘం వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా మండలంలోని మల్లారం గ్రామంలో మంగళవారం బీజేపీ నాయకులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గాదె కృష్ణారావు, మండల ప్రధాన కార్యదర్శి రాయల రమేష్, పెరికె కిరణ్, గొల్లమండల నరేష్, సంగీతం సాయిచంద్, నాగేశ్వర్‌రావు, కటికి నరసింహారావు, పుల్లారావు ఉన్నారు.

పౌర సేవా పత్రం ఏర్పాటు చేయాలి

మధిర: మీ సేవా కేంద్రాల్లో వివిధ రకాల సేవలు వాటి ధరలను తెలిపేలా పౌర సేవా పత్రం సేవా కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు గడ్డం శ్రీహరి చౌదరి కోరారు. మంగళవారం పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. గుండా చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

వితరణ

వైరా: లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ రేపాల మదన్మోహన్ జన్మదినం పురస్కరించుకుని ఆయన ఆర్థిక సాయంతో వైరా మున్సిపాలిటీ పరిధిలోని (గుట్టబడి) ప్రాథమిక పాఠశాలకు రూ.10 వేలు విలువ చేసే ఆటవస్తువులను పీడీజీ డాక్టర్ కాపా మురళీకృష్ణ అందజేశారు. క్లబ్ వైరా అధ్యక్షుడు ఏడునూతల బుచ్చిరామారావు, చెరుకూరి శ్రీనివాసరావు, పెనుగొండ ఉపేందర్‌రావు, నాగేశ్వరరావు, ఏపూరి రాజారావు, రాంబాబు, సురేష్, కృష్ణమూర్తి, లక్ష్మీనారాయణ, హెచ్ఎం శ్రీనివాసాచారి, గృహలక్ష్మి, సల్మా, లక్ష్మి ఉన్నారు.

మట్టి మాఫియాను అడ్డుకోవాలి

జీజర్ల: మండలంలో మట్టి మాఫీయాను సీపీఐ మండల కార్యదర్శి గడల భాస్కర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గుబ్బగుర్తిలో పీహెచ్‌సీ నిర్మించి వైద్య సేవలందించాలని, ఉపాధి పనులు 200 రోజులకు పెంచాలన్నారు. నాయకులు స్వర్ణ రమేష్, మణిగే కోటేశ్వరరావు, సీతారాములు, వెంకన్న ఉన్నారు.

నివాళి

చింతకాని: మండలపరిధిలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు శెట్టి మోహన్‌రావు సతీమణి అన్నపూర్ణ మృతదేహాన్ని మంగళవారం పలువురు నాయకులు సందర్శించి నివాళులర్పించారు. ఎమ్మెల్సీ తాత మధుసూదన్, జెడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, సీడ్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, నాయకులు గుండ్లపల్లి శేషగిరి, మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య, కురుగుంట్ల రవీందర్‌రెడ్డి, కన్నెబోయిన కుటుంబరావు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

ఎర్రుపాలెం: మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు రూ.5.54లక్షల విలువైన సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను పార్టీ మండలాధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మధిర ఏఎంసీ చైర్మన్ బండారు నర్సింహారావు పంపిణీ చేశారు. నాయకులు యరమల పూర్ణచంద్రారెడ్డి, శ్రీనివాసరెడ్డి, నాగిరెడ్డి, యన్నం పిచ్చిరెడ్డి, లక్ష్మణరావు, శ్రీనివాసరావు, కృష్ణారావు, షేక్ ఇస్మాయిల్, బాబురావు, సాంబశివరావు, రాజీవ్‌గాంధీ, రామారావు ఉన్నారు.

ఇంజనీరింగ్ విద్యార్థికి రూ.లక్ష ఆర్థికసాయం

మధిర: మండలంలోని ఆత్కూరుకు చెందిన పెరుమాళ్లపల్లి రాజు – శాంతికుమారి కుమార్తె సుమాంజలికి ఐఐటీ కాన్పూర్‌లో సీటు వచ్చినా ఆర్థిక కారణాలతో ఇబ్బంది పడుతున్నట్లు తెలియడంతో ఎన్ఆర్ఐ చేయూతనిచ్చారు. సుమాంజలి ఫీజుతో పాటు ఇతర ఖర్చులకు ఇబ్బంది పడుతున్నట్లు సిరిపురం గ్రామానికి చెందిన న్యాయవాది గుజ్జు అరుణ ఆమె స్నేహితురాలు, అమెరికాలోని టెక్సాస్ స్థిరపడిన జోయా చిట్టిరెడ్డికి తెలిపారు. దీంతో సుమాంజలి అవసరాలకు జోయా పంపించిన రూ.లక్ష నగదును మంగళవారం ఆమెకు అరుణ అందజేయగా కృతజ్ఞతలు తెలిపింది.

ఘనంగా ‘సీత్లా’ వేడుకలు

సీత్లా భవాని పండుగను గిరిజనులు మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా తండా పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సీత్లా మాతకు పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. గొర్రెలు, మేకలు బలిచ్చి పశువులతో దాటోడు వేడుక నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



మధిర: వంగవీడు గ్రామంలో



ఏన్కూరు: భగవాన్‌నాయక్ తండాలో..



కారేపల్లి: వెంకటసాయినగర్‌లో..